# ఉత్తర తెలంగాణా అభివృద్ధి

## కొన్ని సూచనలు







కొలిపాక నాందేవ్







ప్రజాశక్తి బుక్‌హౌస్

# ఉత్తర తెలంగాణా అభివృద్ధి - కొన్ని సూచనలు

కొలిపాక నాందేవ్

# ఉత్తర తెలంగాణా అభివృద్ధి
# కొన్ని సూచనలు

కొలిపాక నాందేవ్

**ప్రజాశక్తి బుక్‌హౌస్ (తెలంగాణ)**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

102582

ప్రచురణ సంఖ్య : 1332

ప్రథమ ముద్రణ : సెప్టెంబర్, 2014

వెల : ₹ 50/-

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్** (తెలంగాణ)

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

బ్రాంచీలు

హైదరాబాద్ (చిక్కడపల్లి), హైదరాబాద్ (ఎస్.వి.కె.),

నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం,

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in

# విషయసూచిక

పరిచయం ..................................................... 7

ముందుమాట ................................................... 11

1. సమగ్ర భూ పంపిణీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం..!.............. 13

2. సాగు లాభదాయకం కావాలి ..................................... 19

3. వరప్రదాయిని వట్టిపోతోంది..!!

ప్రమాదంలో ఎస్ఆర్ఎస్పి ....................................... 25

4. చిన్ననీటి వనరులపై చిన్నచూపొద్దు..!!........................... 31

5. అంతర్రాష్ట్ర ప్రాజెక్టులను పూర్తి చేయండి

'పెన్‌గంగ', 'లెండి'పై జనం ఆశలు ............................. 35

6. విత్తనంపై పెత్తనం ప్రభుత్వానిదే కావాలి ........................ 45

7. కేజీ నుండి పీజీ...

ఉచిత నిర్బంధ విద్య సాధ్యమే..! ................................ 51

8. వైద్యం, వైద్య విద్య సరుకు కారాదు ............................. 57

9. వనరులనేకం.. చిత్తశుద్ధి అవసరం ............................ 65

10. ఆదిలాబాద్‌లో వేళ్ళూనుకున్న దళాల్ వ్యవస్థ ................... 69

11. అడవితల్లి ఆక్రందన ఆగేదెన్నడు..!! ............................. 75

12. నేతలకు పట్టని నేతన్నల గోడు ................................. 81

13. ఈ చావులను ఆపలేరా...? ........................................ 87

14. సరైన పథకం వుంటే
పనులు, ఉపాధికి కొరతే లేదు ........................................ 93

15. ఎన్నాళ్ళీ ఎడారి వెతలు ............................................ 99

16. మాటల్లోనే 'ఆదర్శం'..!
అభివృద్ధికి నోచని ఆదిలాబాద్ .................................. 103

ముగింపు ................................................................ 109

# పరిచయం

**తె**లంగాణా రాష్ట్రం వాస్తవ రూపం ధరించింది. పది జిల్లాలతో 2 జూన్ 2014న రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తూ కేంద్ర గెజెట్‌లో ప్రకటన వచ్చింది. తెలంగాణాను వెనకబాటుతనం నుండి అభివృద్ధిపథం వైపు తీసుకెళ్ళడానికి రాష్ట్ర విభజన ఒకే కారణంగా ప్రచారం చేస్తున్నారు. ఒక ప్రాంతం నాగరికత అభివృద్ధికి మూడు అంశాలు కీలకం. 1 సాగునీరు – త్రాగునీరు, 2. ఉపాధి, 3 విద్య.

ఈ మూడు అంశాలలో అభివృద్ధి సాధిస్తే మిగతా అన్ని రంగాలు అభివృద్ధి సాధించడానికి తోడ్పాటునిస్తాయి. భౌగోళికంగా తెలంగాణా రాష్ట్ర విస్తీర్ణం 2.84 కోట్ల ఎకరాలు కాగా ఇందులో 67.75 లక్షల ఎకరాలు అడవులు విస్తరించి ఉన్నాయి. మిగతా సాగు భూమిలో 51 లక్షల ఎకరాలను బీళ్ళుగా మార్చారు. ప్రస్తుతం సాగులోనున్న భూమి 1.14 కోట్ల ఎకరాలు మాత్రమే.

వాస్తవ సాగుదారుగా నేటికీ రెవెన్యూ రికార్డులలో నమోదు కాని వారి సంఖ్య లక్షల్లో ఉంది. దళిత, గిరిజనులు రాష్ట్రంలో 12.05లక్షల కమతాలుండగా 33.11 లక్షల ఎకరాలు మాత్రమే వారి సాగులో ఉంది. గ్రామీణ జనాభాలో నూటికి 50శాతం మందికి భూమిలేదు. భూమి కొరకు సాగిన ఉద్యమాలను పాలక వర్గాలు నీరుగారుస్తూ వస్తున్నాయి. ఉన్న భూమి కూడా సాగునీటి వనరులు లేక వర్షంపై ఆధారపడిన ఉత్తర తెలంగాణాను పరిశీలిస్తే : అదిలాబాద్ జిల్లాలో 20లక్షల ఎకరాలు సాగుభూమి కాగా 1.40 లక్షల ఎకరాలకు మాత్రమే కాలువల ద్వారా నీరు అందుతున్నది. 4615 చెరువులుండగా రిపేర్లు లేక సాగు కావల్సిన భూమిలో 50శాతం మాత్రమే

సాగు అవుతున్నది. నిజామాబాద్‌లో 13లక్షల ఎకరాలు సాగులో ఉన్నప్పటికీ భారీ ప్రాజెక్టుల ద్వారా 3లక్షల ఎకరాలు, మధ్య తరహా ప్రాజెక్టుల ద్వారా 24వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 19లక్షల ఎకరాలు విస్తీర్ణం ఉండగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా 5.50లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నారు. చెరువుల క్రింద మరో 1లక్ష ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ మూడు జిల్లాలో ప్రకృతి సిద్ధంగా ఉన్న నీటి లభ్యత పుష్కలంగా ఉంది. కానీ నీటి నిల్వ వనరులు లేకపోవడం వెనుకబాటుకు ప్రధాన కారణం. వ్యవసాయం అభివృద్ధి కాకపోవడం వలన ఈ జిల్లాలలో వలసలు ఎక్కువగా ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతాలకే కాక విదేశాలకు కూడా వలసలు వెళ్ళి అక్కడే బ్రతుకులు సాగిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 26 మధ్యతరహా ప్రాజెక్టులు చేపట్టి 2 దశాబ్దాలు గడిచినా ఏ ఒక్కటీ పూర్తి కాలేదు. 2005లో మొదలైన జలయజ్ఞంలో తెలంగాణా జిల్లాలో 89వేల కోట్ల వ్యయ అంచనా, 21 భారీ ప్రాజెక్టులతో 58లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగానూ, 8.73లక్షల ఎకరాలు స్థిరీకరణ క్రింద లక్ష్యం నిర్ణయించారు. 2013 జనవరి నాటికి 28,700కోట్లు వ్యయం చేసినా లక్ష ఎకరాలకు మించి అదనంగా నీరు రాలేదు. అదే విధంగా 2వేల కోట్లతో 15 మధ్య తరహా ప్రాజెక్టులను 2లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా 1600కోట్లు వ్యయం చేసారు. నీటిని వదలిన ప్రాజెక్టుల క్రింద కూడా కాలువలు లేక లబ్ది చేకూరలేదు. తెలంగాణాలో 35,500 చెరువుల క్రింద 17లక్షల ఎకరాలు ఆయకట్టు సాగు కావలసి ఉంది. అయినప్పటికీ చెరువులు మరమత్తులకు నోచుకోక 4.5లక్షల ఎకరాలు మాత్రమే సాగు అవుతున్నాయి. పరిస్థితి ఈ విధంగా ఉంటే ఉపాధి ఎక్కడ లభిస్తుంది. అందుకే ఉపాధి కొరకు పట్టణాలకు, పారిశ్రామిక ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు.

విద్యా రంగంలో ఈ ప్రాంతం అత్యంత వెనుకబడి ఉంది. భారతదేశ అక్షరాస్యత 74శాతం ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత 64 శాతంగా ఉంది. ఉత్తర తెలంగాణాలో 50-54 శాతం మధ్య అక్షరాస్యత ఉంది. అక్షరాస్యత అనగా ప్రభుత్వ గణాంకాల ప్రకారం పాఠశాలలో పేరు నమోదు చేయించుకున్నవారు లెక్కలోకి వస్తారు. దళిత, గిరిజనులు మరియు బాలికల విద్యలో 40 శాతం దాటి లేదంటే అతిశయోక్తి కాదు. 1-10వ తరగతి వరకు అత్యధికంగా డ్రాపౌట్స్ 50-53 శాతంగా ఉన్నాయి.

ఇందులో ఇంటర్ చదివే వరకు 75 శాతం డ్రాపౌట్స్ ఉంటున్నాయి. ఇలాంటి పరిస్థితులను రచయిత నామ్‌దేవ్ కళ్ళకు కట్టినట్టు తన రచనలలో చెప్పారు.

రవాణా విషయానికి వస్తే జిల్లా ముఖ్య పట్టణాలకు రైల్వే స్టేషన్లు ఉన్నప్పటికీ రైళ్ళ రవాణా మాత్రం ఉండదు. కొత్త లైన్లు వెయ్యడానికి అనేక ప్రతిపాదనలు కేంద్రం మంజూరు చేసినా ఒక్కటీ అమలులో లేదు. ఆదిలాబాద్ నుండి మంచిర్యాల, ఆదిలాబాద్ నుండి ఆసిఫాబాద్, ఆదిలాబాద్-2 ఆర్మూర్, కరీంనగర్ నుండి ఆర్మూరు, మనోహరాబాద్ నుండి పెద్దపెల్లికి రైల్వే రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా మాత్రమే ఉత్తర తెలంగాణా అభివృద్ధికి నోచుకుంటుంది. రవాణా లేని ప్రాంతాలు ఏనాడూ అభివృద్ధి కావు. రైల్వేతో పాటు రాష్ట్ర రవాణా వ్యవస్థ కూడా ఈ జిల్లాలో అభివృద్ధి కావాలి.

ఆరోగ్య పరిస్థితి అత్యంత హృదయ విదారకం. మలేరియా లాంటి జబ్బుతో ఏటా 3వేల మంది మరణిస్తున్నారు. అందులో మెజార్టీ గిరిజనులు. వీరికి వారి గ్రామాల నుండి వైద్య సౌకర్యం కొరకు రావడానికి రహదారుల సమస్య కాగా ప్రభుత్వ హెల్త్ సెంటర్స్ మరియు దవాఖానాల్లో డాక్టర్లు, మందులు లేని దుస్థితి కొనసాగుతున్నది. హాస్టళ్లలో అనారోగ్యానికి గురికాని పిల్లలు లేరు. ఆరోగ్య రంగంలో ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపాల్సి ఉంది. పై కీలకాంశాలే కాక భూస్వామ్య విధానాల ఫలితంగా సామాజిక పీడన, ఆర్థిక దోపిడీకి మెజారిటీ ప్రజలు గురవుతున్నారు. సంస్థాగత ఆర్థిక వనరులు, బ్యాంకులు తగినంత రుణ సదుపాయం కల్పించకపోవడం వలన ప్రైవేటు వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నది. కనీస ఉపాధి కల్గించే పారిశ్రామిక సంస్థలు కూడా లేవు. దీనికి తోడు ప్రభుత్వ యంత్రాంగంచే నిర్బంధం మాత్రం కొనసాగిస్తున్నారు. గతంలో ఈ జిల్లాలలో ఎవరైనా ఉద్యోగులు పనిచేయాలంటే "పనిష్మెంట్‌గా" ఆలోచించే వారు. అధికారులు ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో లేనివారి సంఖ్య గణనీయంగా ఉంది. తాము ఉండడానికి వనరులు లేకపోవడం వలన పనిచేయలేకపోతున్నామని చెప్పేవారు అక్కడి ప్రజల జీవన పరిస్థితులను ఎలా అర్థం చేసుకుంటారు..?

ప్రస్తుత ప్రభుత్వం ఈ అంశాలను కూలంకషంగా పరిశీలించి సత్వర, శాశ్వత చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అనుభవించి, చూసి ఈ రచన చేసారు నామ్‌దేవ్. ఉత్తర తెలంగాణా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరంగా ప్రజల ముందుకు తెచ్చారు. అభ్యుదయవాదులు ఈ పుస్తకాన్ని చదవడం ద్వారా అక్కడ ఉన్న ప్రజల పరిస్థితిని అర్థం చేసుకోవడం సులువవుతుంది. రచయిత చాలా కాలంగా ప్రజాశక్తిలో పనిచేస్తున్నారు. సామాజిక స్పృహతో ఈ రచనకు పూనుకున్నారు. దీనిని పాఠకులు ఆదరిస్తారని భావిస్తున్నాను.

**తేది : 20-07-2014** **- సారంపల్లి మల్లారెడ్డి**

**హైదరాబాద్**

# ముందుమాట

**2**9వ రాష్ట్రంగా 'తెలంగాణ' అనే కొత్త రాష్ట్రం భారతదేశ చిత్రపటంలో చేరింది. తొలి ప్రభుత్వమూ కొలువుదీరింది. తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)కి జనం పట్టం కట్టారు. తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తారనే నమ్మకం, మన రాష్ట్రాన్ని మనమే ఏలుకోవాలనే తలంపుతో ఈ తీర్పునిచ్చారు. తెలంగాణ ఏర్పడితే తమ కలలు ఫలిస్తాయని ఎదురుచూస్తున్న నాలుగు కోట్ల జనం భవిష్యత్తు ఇప్పుడు ప్రధానం. నవ తెలంగాణ నిర్మించుకోవడం ప్రధానం. సంక్షేమం, సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. నగరాల్లో నివసిస్తున్న ప్రజలు ఏ అభివృద్ధి ఫలాలు, సౌకర్యాలను పొందుతున్నారో.. ఆదిలాబాద్ అడవుల్లోని ఓ మారుమూల గిరిజన గ్రామంలో, కరీంనగర్ జిల్లాలోని కాటారం చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు సైతం అలాంటి సౌకర్యాలు పొందినరోజే సమగ్రాభివృద్ధి సాధించినట్లు. దళిత వాడల్లోనూ అన్ని మౌళిక వసతులు కల్పించిన రోజు ఆర్థిక స్వావలంబన పొంది సమాజంలో వారు సగర్వంగా తలెత్తుకుని నిలబడ్డ రోజు నిజమైన సామాజిక న్యాయం వచ్చినట్లు. ఈ తరహా అభివృద్ధి సాధించాలంటే కొత్త ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి. ఆర్థిక అసమానతలు లేని సమగ్రాభివృద్ధిని సాధించాలి. అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. దీనికోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన సమయమిది. నవ తెలంగాణ నిర్మాణంలో ఉద్యోగులు, యువత, కార్మికులు, కర్షకులు, కూలీలు ఇలా

రాష్ట్రంలోని ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన సందర్భమిది. ఆ దిశగా నాకు సన్నిహిత పరిచయం ఉన్న ఉత్తర తెలంగాణా అభివృద్ధికి కొన్ని సూచనలు చేయాలని భావించాను. ఆ చిన్న ప్రయత్నమే ఇది...ఈ రచనలపై మీ స్పందన తెలియజేస్తే వాటిని సహృదయంతో స్వీకరిస్తాను.


**ఇట్లు**

**మీ.. నాందేవ్**

**ఫోన్ : + 919490099387**

# 1

# సమగ్ర భూ పంపిణీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం..!

**రా**ష్ట్రంలో భూమి లేని కుటుంబాలు గ్రామీణ ప్రాంతంలో 50 శాతంగా ఉన్నాయి. అందులో దళితులు, గిరిజనులు వెనకబడిన తరగతుల వారు ఎక్కువగా ఉన్నారు. దళితుల్లో 50 శాతం మందికి, గిరిజనుల్లో 43 శాతం మందికి సెంటు భూమి లేదు. కాని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పేదలకు 73.74 లక్షల ఎకరాలు, 30.08 లక్షల మందికి పంపిణీ చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. 1957–2003 వరకు 19.62 లక్షల ఎకరాలు ఇళ్లస్థలాలకు పట్టాలిచ్చినట్లు ప్రభుత్వ నివేదికలు పేర్కొంటున్నాయి. అదే విధంగా దళితులకు భూమి కొనుగోలు పథకాన్ని 1982 నుండి ప్రారంభించినట్లు బడ్జెట్ వ్యయాలు తెలియజేస్తున్నాయి. కాని వాస్తవమేంటి.? ఇంత భూమి పంపిణీ చేసినా తిరిగి భూమి లేని పేదల సంఖ్య ఎందుకు పెరుగుతోంది.

తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం 2.84 లక్షల ఎకరాలు ఉంది. ఇందులో అడవులు 67.75 లక్షల ఎకరాలున్నాయి. ఇంత విశాలమైన భూభాగం ఉన్నప్పటికీ సగానికి ఎక్కువ జనాభాకు భూములెందుకు ఉండడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 1977 నుండి 2002 డిసెంబర్ నాటికి తెలంగాణ జిల్లాలలో దళితులకు 1.01 లక్షల ఎకరాలు, గిరిజనులకు 0.80 లక్షల ఎకరాలు, ఇతరులకు 1.25 లక్షల ఎకరాలు మొత్తం 3.07 లక్షల ఎకరాలను సీలింగు మిగులు భూములను పంపిణీ చేశామని ప్రభుత్వం చెబుతోంది. దీని కింద వివిధ దశల్లో 3.82 లక్షల మంది లబ్ధి పొందారని నివేదికలు తెలుపుతున్నాయి. అదే విధంగా అసైన్డ్ చేసిన భూమి తెలంగాణ జిల్లాలో

దళిత, గిరిజనులు, ఇతరులకు కలిపి 16.79 లక్షల ఎకరాలను 10.09 లక్షల మందికి పంపిణీ చేసినట్లు నివేదికలు రూపొందించారు. ఇనాం భూముల రద్దు చట్టం కింద 80 వేల మందికి 2.37 లక్షల ఎకరాలు పంపిణీ చేశారు. చరిత్రాత్మకమైన రక్షిత కౌలుదారీ చట్టం కింద (38ఇ/1955) ప్రకారం 3.51 లక్ష ఎకరాల భూమిని అసైన్డ్ చేశారు. ఇవి కాక 1945లో ఆచార్య వినోభాబావే భూదాన పథకం కింద కూడా భూములు పంపిణీ చేశారు. అసైన్డ్ చట్టాలకు విరుద్ధంగా ఈ భూములన్నీ తిరిగి భూస్వాములు, ధనికుల చేతికి వెళ్ళాయి. దీనిని గుర్తించి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 5 విడతలుగా 7.04 లక్షల ఎకరాలు ఉభయ రాష్ట్రాల్లోని పేదలకు పంపిణీ చేశారు. ఆరో విడత కిరణ్‌కుమార్‌రెడ్డి 82 వేల ఎకరాలు పంపిణీ చేశారు. కాని ఇందులో అనేక వివాదాలు, సమస్యలు ఉన్నాయి. పంపిణీ చేసిన దాంట్లో పట్టా కాగితాలపై మూడెకరాలు రాస్తే పొజిషన్‌లో రెండెకరాలు, ఒక ఎకరమే ఉన్న పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కొందరికి పట్టాలిచ్చినా పొజిషన్‌లో భూములు చూపలేదు. చూపిన చోట అన్నీ బండలు, గుట్టలతో సాగుకు యోగ్యం కాని పరిస్థితి. వాటిని పూర్తిస్థాయిలో చదును చేయక ఉపయోగంలోకి రాలేదు. పంపిణీ చేసిన దాంట్లోనూ అత్యధిక భూములను ప్రభుత్వ అవసరాల నిమిత్తం స్వాధీనం చేసుకోగా, మరికొన్ని తిరిగి భూస్వాముల చేతికి వెళ్ళాయి. అసైన్డ్ చట్టంలోని లొసుగులను ఉపయోగించుకొని కొందరు కబ్జాలకు పాల్పడ్డారు. 15 ఆగస్టు 2014 నుండి మరో ఏడు లక్షల ఎకరాలు తెలంగాణలో పంపిణీ చేస్తానని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ ప్రకటించారు. పై సమస్యలను, వివాదాస్పద అంశాలనూ ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాలి. ఇప్పటి వరకు లక్షల ఎకరాల భూములు పంపిణీ జరిగినా చట్టాల అమలు సరిగా లేకపోవడం ఫలితంగా తిరిగి భూస్వాముల చేతికే భూములు చేరుతున్నాయి. అందువల్ల చట్టాలలోని లొసుగులను సవరించకుండా భూ పంపిణీ చేస్తే పెద్దగా ఉపయోగముండదు.

రాష్ట్రంలో సాగుభూమి 165 లక్షల ఎకరాలుంది. ఇందులో 51 లక్షల ఎకరాలు వివిధ కారణాల వల్ల బీడుగా మార్చారు. వాస్తవ సాగు 115 లక్షల ఎకరాలు మాత్రమే ఉంది. ఇందులో దళితుల వద్ద ఉన్న భూమి 15 లక్షల ఎకరాలు కాగా గిరిజనుల వద్ద 18 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉంది. సాగు భూమిలో దళితులకు 9.17 శాతం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Uttara+Telangana+Abhivrudhi+Konni+Soochanalu**

* * *